**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 19 జూన్, 2020.**

**వలస కార్మికుల పునరావాస పథకంలో**

**ఆంధ్రప్రదేశ్‌కు కూడా స్థానం కల్పించాలి**

కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల నుండి స్వరాష్ట్రాలకు తిరిగి వెళ్ళిన వలస కార్మికుల పునరావాసానికి ప్రత్యేక పథకం ప్రకటించింది. బీహార్, ఝార్ఖండ్ లాంటి ఆరు రాష్ట్రాలకు చెందిన 116 జిల్లాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం లేదు. కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఈ పథకాన్ని సంకుచిత దృక్పథంతో ప్రకటించింది. మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, అనంతపురం, కర్నూలు లాంటి కొన్ని జిల్లాల నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు గల్ఫ్ లాంటి ఇతర దేశాలకు పెద్ద సంఖ్యలో వలసలు పోయారు. కరోనా నేపథ్యంలో తిరిగి మన రాష్ట్రానికి చేరుకుంటున్నారు. అలాంటి వారి పునరావాసానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర జాబితాలో మన రాష్ట్రం కూడా ఉండేట్లుగా ప్రయత్నం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా వలస కార్మికులకు ఉపాధి, రేషను కార్డులు, ఇళ్ళు వంటి అవసరాలు తీర్చడానికి ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి